---

హేయ్ కాకినాడ కాజా కాజా కైకలూరు బాజా బాజా కాణిపాకం గణపతి పూజ మనదేలే ॥2॥
కోటప్ప కొండపై పేరంటం సింహాద్రి కొండపై సాయంత్రం వెంకన్న కరుణతో కల్యాణం మనదేలే
సిద్ధాంతి పెట్టిన సుముహూర్తం పెద్దోళ్ళు చెప్పిన సిద్ధాంతం సిగ్గంత జారగా శ్రమదానం మనదేలే
హేయ్ కాకినాడ కాజా కాజా కైకలూరు బాజా బాజా కాణిపాకం గణపతి పూజ మనదేలే

హే చిన్ని గుండెనే నీకు దండ చేయనా హే చిన్నవాడి ఆశలన్ని కట్ట కట్టి కాలికే మెట్టె వేయనా
కన్నె జన్మనే నీకు కట్నమివ్వనా తాలలేని ప్రేమపుట్టి తాళి కట్టినప్పుడే తప్పకుండ తాలమేయనా
హొూ నీ భామ చర్యలే ప్రారంభం నా బ్రహ్మ చర్యమే గోవిందం బ్రహ్మాండమైన పరమానందం మనదేలే
హేయ్ కాకినాడ కాజా కాజా కైకలూరు బాజా బాజా కాణిపాకం గణపతి పూజ మనదేలే

హే మల్లెపూలతో ఓ మాట చెప్పనా పిల్లగాడు గిల్లుతుంటే గొళ్ళు గొల్లుమంటూ ఏడవద్దనీ
వెండి మువ్వతో నే విన్నవించనా వేడి పుట్టి అల్లుకుంటే గళ్ళు గళ్ళు మంటూ గుట్టు బైట పెట్టవద్దనీ
ఓ.. పడకింట నిండగా నిశ్శబ్దం పెదవుల్లో పొంగగా కిస్సద్దం అటుపై జరిగిన అణు యుద్ధం మనదేలే
హేయ్ కాకినాడ కాజా కాజా కైకలూరు బాజా బాజా కాణిపాకం గణపతి పూజ మనదేలే

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy